క్లుప్తంగా

కూచిపూడి వాసికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టా అందుకుంటున్న రజిని

కోదాడరూరల్ : మండలంలోని కూచిపూడికి చెందిన శెట్టి శ్రీనివాస్ కుమార్తె రజిని చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కళింగ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందింది. కెమిస్ట్రీలో ఏ స్టడీ ఆఫ్ మెటల్ ఆర్గానిక్ ఫ్రేమ్ వర్క్ అనే అంశంపై ప్రొఫెసర్ అనిల్‌శర్మ సారథ్యంలో చేసిన పరిశోధనకు గాను ఆమెకు డాక్టరేట్ పట్టా లభించింది. కాగా ఆమె కూచిపూడిలో పాఠశాల విద్య, కోదాడలో కళాశాల విద్య పూర్తి చేసి ప్రస్తుతం గురుకుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ అధ్యాపకురాలిగా పనిచేస్తోంది. డాక్టరేట్ పొందిన ఆమెను కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, తోట శ్రీనివాస్‌తో పాటు గ్రామస్తులు అభినందించారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఉపేందర్

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎంవైసీసీ ఆధ్వర్యంలో శనివారం కోదాడ డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ చింతకాయల ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయన్నారు. ఎంవైసీసీ నిర్వాహకుడు ఇటికాల జాన్‌సుందర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం


క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

నడిగూడెం : క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని వనపర్తి సేవా దళం ట్రస్టు చైర్మన్ వనపర్తి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాణాల కవిత, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతికుమార్, చేకూరు శివ, పేరెల్లి కోటి, గడ్డం మల్లేష్, బాణాల నాగరాజు, శీలం గోపి, గుండు విజయ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ అందజేత


కుట్టు మిషన్ అందజేస్తున్న దాత, కౌన్సిలర్

హుజూర్‌నగర్ : పట్టణానికి చెందిన పేద మహిళ వజ్రపు శ్వేతకు పట్టణ వాసవీ సేన కమిటీ ఆధ్వర్యంలో శనివారం ముక్కా పృథ్వీకుమార్ రూ.7 వేల విలువ గల కుట్టుమిషన్ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు, తమ్మన సుజాత, ముక్కా రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని సావిత్రమ్మ వృద్ధాశ్రమంలో మహిళలకు శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా ఆశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు జిలకర రామస్వామి, సత్యనారాయణరెడ్డి, బట్టు మధు, శ్రీరాంరెడ్డి, క్రాంతికుమార్, రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, యూసుఫ్, విశ్వనాథ్, అజయ్‌కుమార్ ఉన్నారు.

కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడిగా కృష్ణయాదవ్


కృష్ణయాదవ్

మునగాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సింహులగూడెం గ్రామ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి నర్సింహులగూడెం గ్రామ కమిటీని నియమించారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా మెంతబోయిన కృష్ణయాదవ్, ఉపాధ్యక్షుడిగా షేక్ సైదా, ప్రధాన కార్యదర్శిగా భిక్షపతి, కార్యదర్శిగా షేక్ జానీ, గ్రామ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడిగా హజరత్ అలీ, కోశాధికారిగా కొప్పుల వీరభద్రంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల నాయకులు గంగుల హరిబాబు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస్‌గౌడ్, నారాయణ, చినగోపి పాల్గొన్నారు.

ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలను సేకరించి బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం బతుకమ్మలను ఒకచోట చేర్చి ఆనందోత్సాహాలతో ఆడిపాడారు. అనంతరం చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


హుజూర్‌నగర్ : 3వ వార్డులో బతుకమ్మలతో మహిళలు, చిన్నారులు


నడిగూడెంలో..


హుజూర్‌నగర్ : 10వ వార్డులో..


నేరేడుచర్ల : విజయదుర్గ ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


నేరేడుచర్ల : నర్సయ్యగూడెంలో..


చిలుకూరు : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


మోతె : రావిపహాడ్‌లో..


మునగాల: శ్రీరామలింగేశ్వర ఆలయంలో..


గరిడేపల్లి : పొనుగోడులో..


మేళ్లచెరువులో..

కాంగ్రెస్ పార్టీతోనే దేశం అభివృద్ధి

• మాజీ ఎమ్మెల్యే పద్మావతి


ఉర్లుగొండలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి

మోతె : కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే పద్మావతి అన్నారు. శనివారం మండలంలో మండలంలోని అన్నారిగూడెం, ఉర్లుగొండతో పాటు పలు గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల గురించి ప్రజలకు వివరించి మాట్లాడారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో సబ్బండ వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందాయన్నారు. తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, మండల నాయకులు ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, చిన వెంకటరెడ్డి, మాతృనాయక్, ఉర్లుగొండ సర్పంచ్ అనిత వెంకటేశ్వర్లు, రాములు, సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలి

• ఎస్పీ రాహుల్ హెగ్డే



మోతె పోలీస్ స్టేషన్‌లోని మ్యాప్‌లో గ్రామాలను గుర్తిస్తున్న ఎస్పీ రాహుల్ హెగ్డే

మోతె : ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు వాహనాల తనిఖీలు పకడ్బందీగా నిర్వహించాలని సూర్యాపేట ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. శనివారం మోతె మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ మాప్‌లో గ్రామాల హద్దులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నిక నియమావళిలో భాగంగా పోలీసులు అప్రమత్తంగా ఉండి సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై నిఘా ఉంచాలన్నారు. వాహనాలు, మద్యం తనిఖీలు విధిగా చేయాలన్నారు. అనంతరం జాతీయ రహదారిపై సింగరేణిపల్లె టోల్ గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఖమ్మం వైపు నుంచి హైదరాబాద్‌కు కారులో వెళ్తున్న వ్యక్తి వద్ద నుంచి లక్ష రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్పీ వెంట కోదాడ డీఎస్పీ ప్రకాష్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సీఐ వీరరాఘవులు మోతె ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎన్నెస్పీ కాలువ పరిశీలన


ప్రమాదకరంగా ఉన్న ఎన్నెస్పీ కాలువను పరిశీలిస్తున్న డీఈ స్వప్న

చిలుకూరు : మండల కేంద్రంలోని అభయాంజనేయస్వామి దేవాలయం వద్ద ప్రమాదకరంగా ఉన్న ఎన్నెస్పీ కాలువను శనివారం ఇరిగేషన్ డీఈ స్వప్న, ఆయల కమిటీ చైర్మన్ దొడ్డా శ్రీనుతో కలిసి పరిశీలించారు. కాలువపై స్లాబ్ లేకపోవడంతో భక్తులు దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయడానికి ఇబ్బంది పడుతున్నారని, కాలువపై స్లాబ్ వేయాలని చైర్మన్ శ్రీను కోరారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తానని డీఈ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీల్లో నగదు పట్టివేత


నేరేడుచర్ల : పట్టుబడిన నగదు వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్

మఠంపల్లి : మండలంలో పలు చోట్ల నిర్వహించిన వాహనాల తనిఖీల్లో శుక్రవారం రూ.3,26,500లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ బాలకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటపల్లి వద్ద వాహనాల తనిఖీల్లో హుజూర్‌నగర్‌కు చెందిన పేరం చిన నరసింహ బైక్‌పై పిడుగురాళ్లకు తీసుకెళ్తున్న రూ.62వేలు, గజ్జెల రవీందర్‌రెడ్డి బైక్‌పై మఠంపల్లికి తీసుకెళ్తున్న రూ.1 లక్షను పట్టుకున్నారు. మట్టపల్లి వద్ద కృష్ణానది వంతెనపై తనిఖీల్లో నారాయణపేట జిల్లా నార్వల్ మండలం పాథరచేడు గ్రామానికి చెందిన లక్కిడిదొడ్డి ఆంజనేయులు గుంటూరు జిల్లా తంగెడ నుంచి మిర్యాలగూడకు బైక్‌పై తీసుకువెళ్తున్న రూ.1 లక్ష 64 వేల 500 లను స్వాధీనం చేసుకున్నారు. నగదుకు ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్‌కు అందజేసినట్లు పేర్కొన్నారు.

రూ.1.30 లక్షల నగదు పట్టివేత

కోదాడరూరల్ : అంతరాష్ట్ర సరిహద్దు అయిన కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద శనివారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రెండు వేర్వేరు వాహనాల్లో రూ.1.30 లక్షల నగదు పట్టుబడింది. విజయవాడకు చెందిన కంచర్ల నాగేశ్వరరావు ఎలాక్ట్రానిక్స్ సామగ్రి కొనుగోలు చేసేందుకు హైదరాబాద్‌కు వెళ్తుండగా రూ.60 వేలు, ఏపీ నుంచి హైదారా బాద్‌కు వెళ్తున్న మరో కారులో రూ.70 వేలు పట్టుబడ్డాయి. నగదుకు సంబంధించిన ఆధారాలు చూపిస్తే వాహనాలను వదిలేస్తున్నట్లు ఎస్‌ఐ సాయిప్రశాంత్ తెలిపారు.

చిల్లేపల్లి వద్ద రూ. 1.20 లక్షలు సీజ్

నేరేడుచర్ల : మండలంలోని చిల్లెపల్లి బ్రిడ్జి సమీపంలోని టోల్ గేట్ వద్ద శనివారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో నేరేడుచర్ల మండలం కేతిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొల్లం వీరయ్య రూ.లక్షా 20 వేలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి ఆర్డీఓకు అప్పగించినట్లు ఎస్‌ఐ పచ్చిపాల పరమేష్ తెలిపారు.

నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతగా సంరక్షించాలి

• జెడ్పీ సీఈఓ సురేష్


మునగాల: ర్యాలీ నిర్వహిస్తున్న సీఈఓ, అధికారులు


కోదాడ : మొక్కకు నీరు పోస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్

మునగాల : నాటిన ప్రతి మొక్కకు విధిగా నీరు పోసి సంరక్షించాలని జిల్లా పరిషత్ సీఈఓ సురేష్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన మొక్కలకు రక్షించే వారోత్సవాల్లో ఆయన పాల్గొని అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వినియోగం, మొక్కల సంరక్షణ సంబంధించిన ర్యాలీ నిర్వహించేందుకు జనసమీకరణ చేయాలని ముందుగానే సమాచారం ఇచ్చినా పట్టించుకోకపోవడంతో ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శిపై సీఈఓ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ ఆవరణలో ఆయన స్థానిక అధికారులతో కలిసి మొక్కలకు నీరుపోశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వి.ఆంజనేయులు, అటవీ శాఖ అధికారులు లక్ష్మీపతిరావు, ఖాదర్, ప్రేమజ్యోతి, ఏపీఓ శైలజ, ఏపీఎం నగేష్, ఉపాధి హామీ పథకం సీసీలు రవి, అశ్విని, ఈసీ కళ్యాణ్, టీఏలు శ్రీధర్, రాంబాబు, శేఖర్, సర్పంచ్ ఉపేందర్, కార్యదర్శి శ్వేత, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, మేట్లు, సైదులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

కోదాడ : మొక్కలను నాటడమే కాదు వాటి సంరక్షణను ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ కోరారు. శనివారం కోదాడలో కోదాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కల సంరక్షణ వారోత్సవాలను ఆయన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సమభావన సంఘాల మహిళలు పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహించే మొక్కలను సంరక్షించే వారోత్సవాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి సంతోష్‌కుమార్, ఎంపీడీఓ వనజ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మొక్కలను సంరక్షించే వారోత్సవాలను అధికారులు ప్రారంభించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత, ఎస్‌ఐ వెంకటరెడ్డి, ఎంపీఓ మౌలానా, డీపీఎం రత్తయ్య, ఏపీఓ సురేష్, ఏపీఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఫారెస్ట్ ఆఫీసర్ క్రాంతి పాల్గొన్నారు.

మగ్రిగూడెంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : నాటిన మొక్కలకు సంరక్షించాల్సిన బాధ్యత అందిరిపై ఉందని ఎంపీడీఓ టి.శాంతకుమారి అన్నారు. శనివారం మండలంలోని మగ్రిగూడెంలో మొక్కల రక్షణ వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, నర్సరీని ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ శైలజ, ఏఎస్‌ఐ లింగారెడ్డి, యువత, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి

నడిగూడెం : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని జిల్లా అటవీ శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి సతీష్‌కుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన 'నీరు పోసి మొక్కను పెంచండి- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అనే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటి, నీరు పోశారు. తహసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ యం.యద్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఎస్‌ఐ ఏడుకొండలు, ఏపీఓ నగేష్, అధికారులు పాల్గొన్నారు.

నీరు పోసి మొక్కలను బతికించాలి

మోతె : నీరు పోసి మొక్కలను –ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని బతికించాలని తహసీల్దార్ ప్రకాష్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మొక్కలు రక్షించే వారోత్సవాలను ప్రారంభించారు. ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ హరిసింగ్, ఏపీఓ మహేష్, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం మొక్కలను కాపాడాలి

నేరేడుచర్ల : హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను బతికించాలని తహసీల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. 'నీరు పోసి మొక్కలను బతికించండి- ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అనే నినాదంతో శనివారం నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

నేరేడుచర్ల : హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను బతికించాలని తహసీల్దార్ సైదులు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. శనివారం నేరేడుచర్లలో 'నీరు పోసి మొక్కలను బతికించండి– ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఓటు వేసి ప్రజాస్వామాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది ఉన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన ర్యాలీ

మఠంపల్లి : మొక్కలకు నీరు పోసి బతికించాలని మండల స్పెషల్ ఆఫీసర్, ఏడీఏ సంధ్యారాణి, ఎంపీడీఓ జానకిరాములు కోరారు. మొక్కలను రక్షించే వారోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలో అధికారులు, ఉద్యోగులు మొక్కల సంరక్షణ, ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, సర్పంచ్‌లు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, వీఓఏలు పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం


మునగాల : విద్యుద్దీపాలతో కనకదుర్గ ఆలయం


కోదాడరూరల్ : దుర్గామాతను ఊరేగింపుగా తీసుకెళ్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

కోదాడరూరల్ : కోదాడలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నయానగర్‌లో ఏర్పాటు చేస్తున్న అమ్మవారి విగ్రహాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు కోలాట ప్రదర్శనతో ఊరేగింపుగా మండపం వద్దకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ ప్రకాష్ హాజరై పూజలు నిర్వహించారు. ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు పగిడిమర్రి మదన్‌మోహన్ రావు, రామినేని శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, రవీందర్‌రావు, రామయ్య, లచ్చయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

శ్రీకనకదుర్గ ఆలయంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని శ్రీకనకదుర్గ ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, విద్యుత్ దీపాలతో అలంకరించారు. తొలిరోజు అమ్మవారు హరిద్రాదేవి (పసుపు) అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ పూజారి రంగభట్టాచార్యులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. శ్రీ కనకదుర్గ సేవా సమాజం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటకనకదుర్గ ఆలయం ముస్తాబు

మునగాల : దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీవేంకటకనకదుర్గ దేవాలయం ముస్తాబైంది. ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. కాగా ఈనెల 20న కనకదుర్గమ్మ పండుగను నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు కందాళ శ్రీనివాసాచార్యులు శనివారం తెలిపారు. ఇందులో భాగంగా 19న రాత్రి ప్రభబండ్ల ఊరేగింపు ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


పార్టీలోని ఆహ్వానిస్తున్న కొణతం చిన వెంకట్‌రెడ్డి

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని చింతబండ కాలనీకి చెందిన యువకులు శనివారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందిప్‌రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చింతలచెరువు కృష్ణ, బారీ వేణు, బబ్లు, సందీప్, చందు ఉన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బ్సలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, కొణతం రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకటేశ్వర్లు, పాండునాయక్, రామకృష్ణ, జాను, శ్రీను ఉన్నారు.

భద్రయ్య ఆశయ సాధనకు కృషిచేయాలి

చిలుకూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తాళ్లూరి భద్రయ్య ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని బేతవోలులో భద్రయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, పొరండ్ల మట్టయ్య, వెంకటయ్య, ఖాజామియా, పెద మల్లయ్య, రామారావు, జానయ్య, జనార్దన్, వీరబాబు పాల్గొన్నారు.


భద్రయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

సంక్షిప్త సమాచారం

రాష్ట్రస్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

నడిగూడెం : హైదరాబాద్‌లోని మున్నూరుకాపు సంక్షేమ భవన్‌లో ఈనెల 15న నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు మండవ నాగమణి, ఎరగాని నాగమణి, పచ్చిపాల రామకృష్ణ, నాగేశ్వరరావు, నాగరాజు, ఆంజనేయులు పాల్గొన్నారు.

పేదల కోసం సీపీఎం పోరాటం

హుజూర్‌నగర్‌రూరల్ : దేశంలో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం చేసేది సీపీఎం మాత్రమేనని ఆ పార్టీ మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండలంలోని గోపాలపురంలో ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ గ్రామ శాఖ క్యాదర్శి సిద్దెల వెంకటయ్య, మండల సభ్యుడు చందాల భిక్షం, మాధవరావు, శోభారాణి పాల్గొన్నారు.

ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యే

నేరేడుచర్ల : నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం అడుతుందని, నోటిఫికేషన్లు వేసి వాటిని రద్దు చేయడంతో ప్రవళిక అనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిందని, ఇది ప్రభుత్వ హత్యేనని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఉట్కూరి సైదులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాయకులు సోమన్న, నాగరాజు, రామనర్సయ్య ఉన్నారు.

8గంటల పని విధానాన్ని అమలు చేయాలి

హుజూర్‌నగర్ : రైస్ మిల్లుల్లో కార్మికులకు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని టీఎస్‌టీయూసీ నాయకుడు రోషపతి అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో రైస్ మిల్ డ్రైవర్ల గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

హుజూర్‌నగర్ : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీసీలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం హుజూర్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సంఘం నాయకులు గోవిందరావు, శ్రీనివాస్, చందు, వెంకటేశ్వర్లు, సతీష్ పాల్గొన్నారు.

నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేయాలి

హుజూర్‌నగర్ : ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్ పాండు అన్నారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 17, 18 తేదీల్లో సూర్యాపేటలో జరిగే సీపీఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. సీపీఎం నాయకులు పల్లె వెంకట రెడ్డి, బ్రహ్మం, సైదులు, హుస్సేన్, కౌన్సిలర్ త్రివేణి, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయించాలి

మఠంపల్లి : పశువులకు సీజనల్ వ్యాధులు సోకకుండా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ కె.శంకర్ కోరారు. శుక్రవారం మండలంలోని పాతదొనబండతండాలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో ఆయన పశువులకు చికిత్స నిర్వహించి మాట్లాడారు. ఆవులు, గేదెలకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ సైదులు, గోపాలమిత్రలు ఉపేందర్, రామ్మోహన్, అజయ్, పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో శనివారం కోదాడ పట్టణానికి చెందిన కీత వెంకటరమణ 4వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు రిటైర్డ్ మిలటరీ అధికారి రామకృష్ణ అన్నదానం చేశారు. నిర్వాహకురాలు విజయమ్మ పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

కోదాడ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నవంబర్ 7న హైద్రాబాద్‌లో నిర్వహించబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి రాజు కోరారు. శనివారం కోదాడలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. కత్తి వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి కోటేష్, ఏపూరి పర్వతాలు, లెనిన్, సత్యరాజు, అంజయ్య, సిద్దెల శ్రీను, సూరి, ఎల్. శ్రీను, బ్రహ్మం, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రధాన కూడళ్లలో శనివారం అమావాస్య సందర్భంగా వాసవి, వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఆకారపు సత్యనారాయణ, మీలా భారతమ్మల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతకోటేశ్వర్‌రావు, రాచకొండ శ్రీనివాస్‌రావు, పొలిశెట్టి సంధ్య, భాగ్యలక్ష్మి, అశోక్, కందికొండ శ్రీనివాస్‌రావు, విజయ్, సత్యనారాయణ, ప్రసాద్, శ్రీను, నటరాజ్ ఉన్నారు.